www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
బుధవారం, 29 నవంబర్ 2023 పేజీలు : 10



## జిల్లాలో 965 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపు

30 శాతం రిజర్వు సిబ్బందితో 5,558 మంది జాభితా జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ : ప్రియాంక అల




# ముగిసిన ప్రచారపర్వం..

## మూగబోయిన మైకులు

- ఇక ప్రచారం పరిసమాప్తం
- ఓటర్లను బుట్టలో వేసుకునేందుకు ప్రలోభాలు షురూ..
- బీఆర్ఎస్, సీపీఐ, ఏ.ఐ.ఎఫ్.బి , బీఎస్పీ, ఇతర ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారాలతో హెూరెత్తించారు..
- మంగళవారం 5 గం తర్వాత బహిరంగ సభలు, రోడ్ షోలతో పాటు పార్టీల ప్రకటనలపై ఈసీ నిషేధం
- నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ బూత్‌ల సంఖ్య 253 కాగ 2,43,846 మంది ఓటర్లు

2లో..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ /అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారపర్వం ముగిసింది. కొత్తగూడెం నియోజకవర్గంలో మంగళవారం సాయంత్రం 5 గంటలకు మైకులు , భారీ ర్యాలీలు మూతపడ్డాయి.గత నెల రోజుల పాటు సాగిన ప్రచారాలతో మైకుల శబ్దాలతో మార్మోగిన కొత్తగూడెం లోని విధులు ఒక్కసారిగా సైలెంట్ అయ్యాయి. బీఆర్ఎస్, సీపీఐ , ఏ.ఐ.ఎఫ్.బి , బీఎస్పీ, ఇతర ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారాలతో హెూరెక్కించారు. ఇటు ప్రచారంలో అటు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల మధ్య మాటల యుద్ధం కూడా పెద్దగానే జరిగింది .అన్ని పార్టీలు అభ్యర్థులు ప్రజలను తనవైపు తిప్పుకొనేందుకు హామీల వర్షం కురిసింది. డిసెంబర్.03న ప్రజలు ఎవర్ని మెచ్చారో, ఎవర్ని ఇంటికి పంపారో తెలిసిపోనుంది.

### గెలుపు ఓటములను నిర్ణయించేది ఓటర్లే..

కొత్తగూడెం నియోజకవర్గంలో సుజాత నగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాలున్నాయి. ఈ ఐదు మండలాల్లో ప్రస్తుతం 2 లక్షల 43 వేల 819 మంది ఓటర్లు ఉన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో యువత దే ఓటరు శాతం ఎక్కువ.

## పోలింగ్ సిబ్బంది మూడవ దశ

# ర్యాండమైజేషన్ పూర్తి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- ఎన్నికల పరిశీలకులతో కలిసి 3వ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

2లో..





2లో..

## రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటిని గెలిపించాలని

# వినూత్న ప్రచారం..

### 28వ డివిజన్ కార్పొరేటర్ పులేందర్ ఆధ్వర్యంలో మోకాళ్లపై కూర్చుని దండం పెడుతూ ఓటర్లకు విజ్ఞప్తి

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్:** రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నే గెలిపించాలని కోరుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ ఆధ్వర్యంలో మంగళవారం వినోబా నగర్ లో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్దలు మోకాళ్లపై కూర్చొని దండాలు పెడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కోరుకంటి చందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు కార్పొరేటర్ ఆధ్వర్యంలో జరిగిన వినూత్న ప్రదర్శన డివిజన్ ప్రజలను ఆకట్టుకుంది అందరికీ అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఎమ్మెల్యే చందర్ పరిపాలన కావాలని కార్పొరేటర్ గా సేవలందిస్తున్న వెన్నుదన్నుగా ఉంటున్న పులిందర్ మోకాళ్లపై నిలబడి దండాలు పెడుతూ ఓటర్లను అభ్యర్థించడం మానవత్వాన్ని పులకరింపజేసింది 28 డివిజన్లోని ఓటర్లందరూ రామగుండం ఎమ్మెల్యే కోరు కంటి చందర్ అన్ననే గెలిపిస్తామని ప్రమాణం చేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తానని హామీ ఇచ్చారు కార్పొరేటర్ ఇంజపూరి పులేందర్ ఆధ్వర్యంలో గడపగడపకు ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించి రామగుండం సమగ్ర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించి మోకాళ్లపై కూర్చున ఓటర్ మహాశయులకు దండాలు పెడుతూ వేడుకున్నారు.

# ముగిసిన ప్రచారపర్వం..

పారిశ్రామిక ప్రాంతంగా పేరున్న కొత్తగూడెం నియోవర్గ ప్రజలు ప్రతి సారి ఎన్నికల్లో విలక్షణ తీర్పులు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక సారి బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం ను గెలిపించారు. అనంతరం2018లో వచ్చిన ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే జలగం ను కాదని అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి వనమా కు పట్టం కట్టారు. తర్వాత ఆయన కాస్త కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కానీ ఈసారి ఎన్నికలు ఇటు అధికార పార్టీలోను అటు కూటమి పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థుల మధ్య హెూరా హెూరీ పోటీ నెలకొని ఉంది.




ప్రలోభాలతో ఓటర్లను బుట్టలో వేసుకునేందుకు అభ్యర్థుల పాట్లు..

ప్రచార ఘట్టం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు సమాప్తం కావడంతో ,నెలరోజులుగా పార్టీలు చేసిన సందడి ఒక్కసారిగా మూగబోయింది.

నియోజకవర్గ వ్యాప్తంగా ప్రలోభాలను తెరచాటు రాజకీయాలను పార్టీలు మొదలు పెట్టాయి. మద్యం, ధనం, నియోజకవర్గ వ్యాప్తంగా ఏరులై పారుతోంది. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి బుట్టలో వేసుకునేందుకు అన్ని పార్టీలు తమ అనుచరులతో కలిసి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లకు పైగా నగదును ఎన్నికల సంఘం స్వాధీనం చేసుకుంది. మద్యం, నగదు పంపిణీని కట్టడి చేయడంపై ఎన్నికల అధికారులు దృష్టిసారించారు. ఇందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దుల్లో ముమ్మర వాహనాలను తనిఖీలు చూస్తున్నారు.

## పచ్చగా ఉన్న రామగుండంలో చిచ్చు పెట్టాలని చూస్తున్న కాంగ్రెస్

- నోట్ల కట్టలతో ఓట్లు కోనాలని చూసే వాళ్లకు ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలి.
- దిగజారుడు రాజకీయలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి.
- ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసీ ప్రతి పక్షాల చెంప చెల్లుమనిపించాలి.
- రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 28/అక్షరం న్యూస్:** ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అత్యధిక మెజారిటీ ఇవ్వడం ద్వారా కపట కాంగ్రెస్ ఆటలు,నాటకాలు ఇక చెల్లవని చెల్లుచీటీ ఇవ్వాల్సిన తరుణం ఆసన్నమైనదని బిఆర్ఎస్ పార్టీరామగుండం నియోజకవర్గ అభ్యర్థి,ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.

గోదావరిఖని తిలక్ నగర్ డౌన్ లోని విశ్వం ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండుసార్లు ఓడిపోయానని సెంటిమెంట్ ప్లే చేస్తూ,నష్టపోయానని నాటకాలు ఆడుతూ,కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ అభ్యర్థి మోసం చేసే ప్రయత్నాన్ని ప్రజలంతా అప్రమత్తమై తిప్పి కొట్టాలన్నారు. కోట్లతో నోట్లతో ఓట్లు కొనాలని చూసే నాయకుడికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ దిగజారుడురాజకీయానికి తెర లేపాడని ఆరోపించారు.నిన్నటికి నిన్న నోట్లకట్టలు ,తనపై దుష్ప్రచారం కోసం ముద్రించిన కరపత్రాలు, ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ దాడుల్లో పట్టుబడడం చూసామన్నారు.గెలవడం కోసం తనపై దుష్ప్రచారమే లక్ష్యంగా ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తులను ఇక్కడ దింపడమేగాక,ఆంధ్ర ఏజెన్సీ నిర్వహించే సోషల్ మీడియాలో తనపై అసభ్యకర పోస్టులు పెట్టడాన్ని ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారన్నారు.ఓడిన తర్వాత హైదరాబాద్ వెళ్లిన కాంగ్రెస్ అభ్యర్థి,అనేక అక్రమ దందాలు, ప్రకృతికి విరుద్ధమైన పనులు చేసి అవినీతి పనులు చేసి కూడబెట్టిన కోట్లతో ఇక్కడి ప్రజలను కొనాలని చూస్తున్నాడని విమర్శించారు.ఈ డబ్బు సంచులను ఏ దందాలు చేసి సంపాదించాడో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సదరు అభ్యర్థిపై ఉందన్నారు.ఆంధ్ర ప్రాంత ముఠాలను దించి దుష్ప్రచార రాజకీయాలకు తెరలేపి ఈగోదావరిఖనిని ఏం చేయాలని చూస్తున్నారని ప్రశ్నించారు.అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ,పచ్చగా ఉన్న రామగుండం నియోజకవర్గంలో మక్కాన్ సింగ్ చిచ్చు పెట్టాలని చూస్తున్నాడన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం బిఆర్ఎస్ నాయకత్వమని,ప్రజల ఆలోచనలకు అనుకూలంగా అభివృద్ధి చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. మన నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే,తాను దత్తత తీసుకొని మరో సిరిసిల్ల,సిద్ధిపేటగా ఆదర్శ నియోజకవర్గంగా మారుస్తానని మంత్రి కేటీఆర్ ఇచ్చిన మాటను గుర్తు చేసుకోవాలన్నారు.రామగుండం నియోజకవర్గంలో దాదాపు లక్షమంది కార్యకర్తల సభ్యత్వం కలిగిన అతిపెద్ద బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని,బదనాం చేయాలని చూడడం ఆకాశం మీద ఉమ్మివేసినట్టేనని అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీలు, జెండాలు,కులాలు,మతాలు పక్కనపెట్టి ఉద్యమంలో కదం కదం కలిపి నడిచినట్టు,రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం చేయి చేయి కలిపి తనతో సహకరించాలన్నారు.

రామగుండం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు మాట్లాడుతూ ఓటు అంటే మనపై ఐదు సంవత్సరాల అధికారాన్ని మరొకరికి కట్టబెట్టడమేనని,పాలకుడిని ఎన్నుకునే ముందు అతని వ్యక్తిగత గుణగణాలు, అతని వెనకనున్న పార్టీ అధినేత,పార్టీ ప్రజల కోసం గతంలో చేసిన పనులు-పథకాలను కూడాపరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రలోభాలకు,తాత్కాలిక ప్రయోజనాలకు లొంగకూడదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే పుట్టిన పార్టీ బిఆర్ఎస్ అని,అధికారం లోకి వచ్చాక తెలంగాణలో కేసీఆర్ పాలనలో తాగు నీరు,సాగునీరు,మానవీయ కోణంలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజారంజకపాలన కొనసాగుతోందన్నారు.తెలంగాణలో అభివృద్ధి గురించి మాట్లాడుకోవాల్సివస్తే 2014కు ముందు,2014 తర్వాత అని చెప్పుకోవాల్సి ఉంటుందన్నారు. రామగుండం నియోజకవర్గం పోరాటాల అడ్డా, త్యాగాల గడ్డ అని,హింసకు, నిర్బంధానికి గురైన ప్రాంతమని,ఇక్కడి ప్రజలు చైతన్యశీలురన్నారు. చందర్ ఎమ్మెల్యేగా అయిదేళ్ల కాలంలో యాభైయేళ్ల అభివృద్ధిని చేసి చూపారన్నారు.ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకున్న కరోనా కాలంలో సైతం వెరవక చందర్ ప్రజలకు సేవలు అందించారన్నారు.రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న చందర్ పై ఎన్నో కేసులు నమోదయ్యాయని,జైలు జీవితం కూడా గడిపాడన్నారు.ఉద్యమం నుంచే ఉద్భవించిన నాయకుడు కోరుకంటి చందర్ కే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్,టి.బి.జి.కే.ఎస్ యూనియన్ అధ్యక్షులు బి.వెంకట్రావు,నాయకులు కౌశిక హరి,పి.టి.స్వామి కో ఆప్షన్ సభ్యురాలు తస్నీంబాను,నాయకులు మాదాసు రామమూర్తి, చిప్ప రాజేశం,దేవరాజ్,ముప్పిడి సత్యప్రసాద్, మున్నా మునిందర్,మీసాల కృష్ణ,గోవర్ధన్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటిని గెలిపించాలని వినూత్న ప్రచారం..



(మొదటి పేజీ తరువాయి)

పులిందర్ చేసిన ప్రచారానికి డివిజన్ ప్రజల్లో విశేష స్పందన లభించింది తమ ఓటు చంద్రన్నకే వేస్తామని కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని కార్పొరేటర్ పులిందర్కు హామీ ఇచ్చారు ఈ ప్రచార కార్యక్రమంలో కార్పొరేటర్ పులేంధర్ తో పాటు బి ఆర్ ఎస్ నాయకులు కొండ సురేష్ జక్కుల ప్రేమ్ కుమార్ ఎండీ మునీర్ పోయిల రవి ములుగు శ్రీనివాస్ కార్యకర్తలు డివిజన్ ప్రజలు పెద్దలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 965 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించే పిఓ, ఎపిఓ, ఓపిఓ ల కేటాయింపునకు మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళ వారం ఐడిఓసి మినీ సమావేశపు హాలులో ఎన్నికల సాధారణ పరిశీల ఎన్నికలకులు కమల్ కిషోర్ హరి కిషోర్, గణేష్ సమక్షంలో ఎన్నికల సంగం నియమావళి మేరకు నియోజకవర్గాలకు సిబ్బంది కేటాయింపునకు ఆన్లైన్ ద్వారా ర్యాండమైజేషన్ చేసినట్లు చెప్పారు. ఐదు నియోజకవర్గాల పరిధిలో సిబ్బంది, మైక్రో పరిశీలకులు కేటాయింపు చేసినట్లు చెప్పారు. జూలూరుపాడుకు మన జిల్లా నుండి, అదేవిధంగా భద్రాచలం నియోజకవర్గ పరిధిలోకి వచ్చే వెంకటాపురం, వాజేడు మండలాలు, ఇల్లందు నియోజకవర్గ పరిధిలోకి వచ్చే గార్ల, బయ్యారం, కామేపల్లి మండలాలలోని పోలింగ్ కేంద్రాలకు ములుగు, ఖమ్మం జిల్లాల నుండి సిబ్బందిని కేటాయింపు చేయనున్నట్లు చెప్పారు. మన జిల్లా పరిధిలో ఉన్న 965 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపుకు అన్ని శాఖల నుండి సేకరించిన సిబ్బంది జాబితా మేరకు కేటాయింపు చేస్తున్నామని చెప్పారు. అదనంగా 30 శాతం రిజర్వు సిబ్బందితో 5558 మంది జాభితా ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు చెప్పారు. నియోజకవర్గాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెన్ పవర్ మేనేజ్ మెంట్ అధికారి, డీఈఓ వెంకటేశ్వరచారి, జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం అధికారి సుశీల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ప్రసాద్, రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

**పెద్దపల్లి, ప్రతినిధి అక్షరం న్యూస్:** జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా, సి.ఎన్. శ్రీధర, రిటర్నింగ్ అధికారులతో కలిసి ఆన్లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 837 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మూడవ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.
పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రం వద్ద నవంబర్ 29 నైట్ స్టే ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.
పోలింగ్ రోజు అనేక రకాల పుకార్లు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, ప్రతి రిటర్నింగ్ అధికారి పరిధిలో ఇద్దరు సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించి, ఫేక్ ప్రచారాల వ్యాప్తిని అరికట్టాలని అన్నారు.
ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జే. అరుణ శ్రీ, పెద్దపల్లి, మంథని రిటర్నింగ్ అధికారులు సి.హెచ్. మధుమోహన్, హనుమా నాయక్, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, ఈ.డి.ఎం. కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

- ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 28 అక్షం న్యూస్:** మండల కేంద్రంలోని పెగడపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి అనంతరం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇద్దరు నాయకులు దోచుకొని దాచుకున్న సంపదతో ఎన్నికలలో ప్రజల్ని మభ్యపెట్టే ఓట్లు దండుకోవాలని చూస్తున్నారన్నారు, వారి మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దన్నారు, అధికారం లేక ముందే ఎన్నో మంచి కార్యక్రమాల్ని చేసి మీ ముందు ఉంచానని,ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా అన్నారు. నన్ను ఆశీర్వదించడానికి వేలాదిగా తరలివచ్చిన ప్రతి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## భావోద్వేగానికి గురైన మాజీ జెడ్పిటిసి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 28 అక్షరం న్యూస్:** రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. ఇటీవల కలవచర్ల గ్రామంలో వెంకటరమణారెడ్డి 50 లక్షల అమ్ముడుపోయినట్టు అబద్ధ ప్రచారాన్ని చేస్తూ కలవచర్ల గ్రామంలోని గుడిలో ప్రమాణం చేయాలని సవాల్ విస్తరణ జరిగిన నేపథ్యంలో దానికి స్పందించిన గంట వెంకట రమణారెడ్డి సవాళ్లు స్వీకరించి వేణుగోపాలస్వామి గుడి నందు తడి బట్ట స్నానం చేసి ప్రమాణం చేయడానికి వెళుతుండగా గ్రామస్తులు అభిమానంతో అందరు ఒక్కసారిగా మీ మీద మాకు నమ్మకం ఉంది ఎవరో అన్నారని మీరు బాధపడద్దని దమ్ముంటే నీమీద ఆరోపణ చేసిన వారే ముందుగా ఇక్కడికి వచ్చి ప్రమాణం చేయాలని చెప్పుతూ అడ్డుకోవడంతో ఒకసారిగా రమణ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు, మీరందరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని మాట ఇచ్చి చేయి గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుకున్నారు.

## విజయమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే చందర్ కుటుంబ సభ్యులు



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 28/అక్షరం న్యూస్:** రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ వారి సతీమణి స్వర్గీయ విజయమ్మ కి నివాళులు అర్పించారు.మంగళవారం ఐదవ వర్ధంతిని పురస్కరించుకొని గోదావరి ఒడ్డునున్న వైకుంఠధామంలో నిర్మించిన విజయమ్మ స్మారక చిహ్నాన్ని పూలు,దండలతో అలంకరించారు. విజయమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే చందర్ ఆయన కుటుంబ సభ్యులు కొడుకు-కోడలు మణిదీప్,స్నేహిత,కుమార్తె ఉజ్వల,విజయమ్మకు పూలతో నివాళులర్పించారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధు ఖతం

- సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్
- ప్రజలందరూ గులాబీ పార్టీ వైపే
- .కారు గుర్తుకు ఓటెయ్యండి
- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 28 అక్షరం న్యూస్:** పొరపాటున ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రైతుబంధు ఆగిపోతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారు తెలియజేశారు. మంగళవారం ఎన్నికల ప్రచార ముగింపు ర్యాలీలో మాట్లాడుతూ రైతుల నోటికాడికి వచ్చిన రైతుబంధు నిధులను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి ఆపివేయించిందన్నారు ప్రతిపక్షంలో ఉంటేనే ఇలా చేస్తే అధికారం ఇస్తే ఇంకేం చేస్తారో ప్రజలు గమనించాలన్నారు. భారాస కు ఓటు వేస్తే రైతుబంధు 16 వేలకు పెంచుతామన్నారు సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భంగపాటేనని అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రజలు మరోసారి నమ్మి ఓట్లు వేస్తారన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లి లో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు. వారంటీ లేని పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చినా, 60 గ్యారంటీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని, ప్రపంచంలో ఎక్కడా కూడా కేసీఆర్ అందిస్తున్న పథకాలు లేవన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, కెసిఆర్ కిట్టు, జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ అంటివి ఒక్కటి కూడా కాంగ్రెస్ మరియు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపాలని అభ్యర్థించారు,రోడ్ షోలో నియోజకవర్గ ఇంచార్జ్ పౌర సరఫరాల ఛైర్మెన్,జిల్లా ఛైర్మెన్ లు,ఎంపీపీ లు,మున్సిపల్ ఛైర్మెన్,జడ్పీటీసీ లు,సీనియర్ నాయకులు, %ూవీజ ధ్రూాజూ% ఛైర్మెన్ లు, వైస్ ఛైర్మెన్ లు, మండల పార్టీ అధ్యక్షులు, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కౌన్సిలర్ లు,పట్టణాధ్యక్షులు,ఉప సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కో ఆప్షన్ లు ,మాజీ ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్ లు,భారాస ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో పాటు వేలాది సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అయిజ పట్టణంలో కార్యకర్తలతో దుమ్ములేపుతున్న ఎన్నికల కారు గుర్తు ఇంటింటికి ప్రచారం

- చైర్మన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు,పార్టీ ముఖ్యనేతలు
- అన్ని వార్డుల నందు మంగళవారం ఇంటింటా బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు ప్రచారం జోరు.
- కెసిఆర్ సంక్షేమ పథకాలే మూడోసారి మళ్లీ మా కేసీఆర్ సార్ ప్రభుత్వం అంటున్న
- ప్రజలు చైర్మన్,వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు పార్టీ ముఖ్యనేతలు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్28/ అక్షరం న్యూస్:** మండలం పరిధిలో అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు,ముఖ్యనేతలు ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో మున్సిపల్ 20 వార్డులో వేల సంఖ్యలో ప్రచారం నినాదలతో జోరుగా 20 వార్డుల ప్రచారం చేసుకుని ముగించుకొని అనంతరం తిక్క వీరేశ్వర స్వామి టెంపుల్ ప్రాంగానికి చేరుకొని అక్కడనుండి భారీ ఎత్తున దాదాపు వేలాది సంఖ్యతో ప్రచారాన్ని నిర్వహించారు. అలంపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడు ను భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్ద ఎత్తున ప్రచారాన్ని చేపట్టారు విజయుడు గెలుపు ఖాయమని చైర్మన్,వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు ముఖ్యనేతలు పేర్కొన్నారు. అనంతరం అన్ని వార్డుల నందు మంగళవారం ఇంటింటా బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు ప్రచారం జోరు. సంక్షేమ పథకాల దేయంగా బిఆర్ఎస్ పార్టీ గెలుపు చైర్మన్,వైస్ ఛైర్మన్,కౌన్సిలర్లు,ముఖ్యనేతలు కెసిఆర్ సారు సంక్షేమ పథకాలే మూడోసారి మళ్లీ మా కేసీఆర్ సార్ ప్రభుత్వం అంటున్న ప్రజలు చైర్మన్,వైస్ ఛైర్మన్,కౌన్సిలర్లు,ముఖ్యనేతలు అలంపూర్ నియోజకవర్గం బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయడు ను కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిద్దాం చైర్మన్,వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు
మంగళవారం 20 వార్డులలో
చైర్మన్,వైస్ ఛైర్మన్,కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు 20 వార్డులలో చైర్మన్,వైస్ ఛైర్మన్,కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు ప్రజలతో ,బిఅర్ఏస్ నాయకులతో,అభిమానులతో భారీ ఎత్తున ఇంటింటికి వెళ్లి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనేక అభివృద్ధి సంక్షేమాలు పథకాలను ఆడపడుచులకు కళ్యాణి లక్ష్మి,షాది ముబారక్, రైతులకు రైతుబంధు, రైతు బీమా వృద్ధులకు, వికలాంగులకు భరోసా పింఛన్లు,కాళేశ్వరం,కొండపోచమ్మ ,సాగర్,అనంతసాగర్,రంగనాయకసాగర్,సీతారామ ,భక్త రామదాసు మొదలగు ప్రాజెక్ట్ లను,పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం,మిషన్ భగీరథ,మిషన్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ త్రాగునీరు మొదలగు ఎన్నో పథకాలను ఇంటింటికి వెళ్లి ఈ పథకాలను ప్రజలకు వివరిస్తూ మన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వమే మళ్ళీ రావాలని మళ్లీ అభివృద్ధిని సాధించుకుందామని అంటూ ఆటపాటలతో కార్ గుర్తును ప్రచారం చేస్తూ వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. అలాగే అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన అలంపూర్ నియోజకవర్గ బిఅర్ఏస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకొని అలంపూర్ నియోజకవర్గాన్ని మొత్తాన్ని మరింత అభివృద్ధి సాధించుకుందాని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,20 వార్డుల కౌన్సిలర్లు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పార్టీ ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్వి విద్యార్థి సంఘాల నాయకులు,
ప్రజలు,రైతులు,మహిళలలు,యువ
నాయకులు,బీఆర్ఎస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నడుముకి 5 లక్షలు కట్టుకున్న ఇద్దరు వ్యక్తులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్.28/అక్షరం న్యూస్:** దమ్మపేట మండలం, మందలపల్లి వద్ద పోలీసుల తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా బైక్ పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పరిశీలించగా ఇద్దరు తమ నడుముకి రూ.5 లక్షలు కట్టుకుని డబ్బులు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ప్రశ్నించగా వారి వద్ద నుండి ఎటువంటి సమాధానం పత్రాలు లేకపోవటంతో నగదు సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## పోలింగ్ రోజు సెలవు దినంగా కాకుండా బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- ఈవీఎం పై 30వ వార్డు ప్రజలకు అవగాహన కల్పించిన వాసు ,కూసన సంధ్య దంపతులు**

**- రెండవ నెంబర్ లోని కారు గుర్తుకు ఓటు వేసి వనమా ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్.28/ అక్షరం న్యూస్:** నవంబర్.30 గురువారం జరగనున్న ఎన్నికల పోలింగ్ రోజును సెలవు దినంగా భావించి జల్సాలకు పాల్పడకుండా బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని 30వ వార్డు బీఆర్ ఎస్ నాయకులు పోస్టాఫీస్ వాసు ,కూసన సంధ్య దంపతులు ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఈవీఎం పై 30వ వార్డు గడపగడపకు వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కూసన సంధ్య మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గుర్తు కారు గుర్తు అని అది ఈవీఎంలో రెండవ స్థానంలో ఉంటుందని కారు గుర్తుపై ఓటు వేసి వనమా ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి వనమా తోనే సాధ్యమని ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా వనమా గెలుపును అడ్డుకోలేరని పేర్కొన్నారు.

## రెండు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.28 /అక్షరం న్యూస్:** 30వ తేదీన జరగబోవు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా కొత్తగూడెం జిల్లా పరిధిలో ఉన్న అన్ని మద్యం దుకాణాలు, బార్లు, కల్లు డిపోలు మంగళవారం 28/11/2023 సాయంత్రం 04 గంటల నుంచి 30 వ తారీకు పోలింగ్ ముగిసే వరకు మూసి ఉంచడం జరుగుతుందని జిల్లా అబ్కారీ అధికారి జానయ్య తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తు%శీ%టారని, ప్రజలు ఏమైనా పిర్యాదులు ఉంటే జిల్లా అబ్కారీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 08744-242464 కు ఫోన్ కు తెలియచేయాలని ఆయన తెలిపారు.

# అభివృద్ధికి తోడు ఉండి అండగా నిలవండి

**- కెసిఆర్ ప్రభుత్వంలోనే ప్రజా సంక్షేమం.. అభివృద్ధికి బాటలు**

**- నాగేపల్లి గ్రామం లో 2.48 కొట్లా తో అభివృద్ధి పనులు**

**-పుట్ట మధుకర్ కు ఒట్టు వేషి భారీ మెజారిటీ తో గెలిపించండి**

**-గ్రామం లో చేసిన అభివృద్ధికి వివరించిన**

**-సర్పంచ్ కొండవేనా ఓదెలు యాదవ్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 28 అక్షరం న్యూస్:** గ్రామస్తులు, అధికారుల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం..ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి గ్రామాలను పచ్చ ధనం పరి శుభ్రతతో అభివృద్ధిలో ముందుకు పోతున్నదని నాగేపల్లి సర్పంచ్ కొండవేనా ఓదెల యాదవ్ అన్నారు. మంగళవారం అక్షరం న్యూస్ ఆయనను సంప్రదించగా గ్రామంలో జరిగిన అభివృద్ధిని ఆయన వివరించారు.. నాగేపల్లి గ్రామానికి జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు రావడం ఇక్కడ ఉన్న వార్డ్ సభ్యులు, గ్రామస్తుల కృషి అభినందనీయమని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రకృతి వనం నర్సరీ డంపింగ్ యార్డ్ స్మశాన వాటిక ప్రతి గల్లీకి సిసి రోడ్డు వేసి గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని అన్నారు. అభివృద్ధి చేసే ప్రభుత్వానికి ఆదరించాలని ఆయన కోరారు...

**-సుమారు రెండు కోట్ల 48 లక్షలతో అభివృద్ధి పనులు..**

మన నాగపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి కెసిఆర్ మరియు పెద్ద పెల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ల సహకారంతో గత 30 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి మేము చేశామని సర్పంచ్ చెప్పారు. నాగేపల్లి గ్రామ పంచాయతీలో సుమారుగా రూ రెండు కోట్ల 48 లక్షలతో లక్షలతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు... గ్రామంలో డి ఎం ఫ్ టీ నిధులతో డ్రైనేజీల నిర్మాణానికి 90.00 లక్షలు, సీసీ రోడ్ల ఏర్పాటు కోసం 60.00లక్షలు,ఐదు కుల సంఘాల భవనాలకు 26.00 లక్షలు, మన ఊరు మనబడి జెడ్ పి హెచ్ ఎస్, ప్రైమరీ పాఠశాలకు 72.00 లక్షలతో నిర్మాణం, అలాగే గ్రామపంచాయతీలో ద్వారా 25 కల్వర్టుల నిర్మాణాలు,10 వ పిల్లల ఎగ్జామ్ కొరకు ఎస్ఎస్సి బోర్డు ఏర్పాటు, మోడల్ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు, సోలార్ విద్యుత్, సోలార్ విద్యుత్తు, చిల్డ్రన్స్ స్టడీ చేరు ఏర్పాటు, తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, నూతన నర్సరీ ఏర్పాటు, సెగ్రిగ్రేషన్ షెడ్, వైకుంఠ దామం దాని చుట్టూ అభివృద్ధి, ఏ బ్లాక్ లో సామూహికమరుగుదొడ్ల ఏర్పాటు, గ్రామపంచాయతీ పారిశుద్ధ పనులకు ట్రాక్టర్ మరియు వాటర్ ట్యాంకర్ ఏర్పాటు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 50 మందికి అందజేత, గ్రామంలో పేద కుటుంబాల వివాహాలకు కల్యాణ లక్ష్మి పథకం ద్వార చేయూత,, పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 8 మందికి పుస్తే మాటలు ఇవ్వడం, పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో మూడు సామూహిక వివాహాలు నిర్వహించడం, ఇద్దరు వికలాంగులకు మూడు చక్రాల వాహనం మరియు ఒకరికి ట్రై సైకిల్, ప్రయాణికుల సౌకర్యం కొరకు పే అండ్ యూస్ మరుగుదొడ్ల నిర్మాణం, గ్రామంలో ఈ జి ఎస్ నిధులతో ద్వారా గ్రామపంచాయతీ నూతన భవనం ఏర్పాటుకు 20 లక్షలతో ప్రతిపాదన చేయడం, బీసీ బందు ద్వారా 31 కుటుంబాలకు చేయూత, దళిత బందు ద్వారా 10 కుటుంబాలకు చేయూత, గృహలక్ష్మి పథకం ద్వారా 26 పేద కుటుంబాలకు ఇల్లు మంజూరు, ప్రజల సహకారంతో గ్రామంలో టెంపుల్ నిర్మాణం, మండల స్థాయిలో 09, జిల్లా స్థాయిలో మూడు ఉత్తమ అవార్డు పొందడం.. ఇవన్నీ గ్రామ అభివృద్ధికి నిదర్శనం అని పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యుల సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, గ్రామాన్ని ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ కొండవేనా ఓదెల యాదవ్ తెలిపారు..

**-గ్రామ పరిశుభ్రతకు చర్యలు..**

నాగేపల్లి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటున్నారు. ఇద్దరిని పంచాయతీ కార్మికులుగా పెట్టుకుని వారి ద్వారా పారిశుధ్య పనులు చేయించడం మురుగు నీటి కాల్వలు శుభ్రం చేయించడం, గ్రామంలో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయడం, రోజూ చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించడం లాంటి పనులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిధులతో పంచాయతీకి తీసుకున్న ట్రాక్టర్‌తో ఇంటింటికీ తిరుగుతూ చెత్త సేకరిస్తున్నారు. పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి రెండు చెత్తబుట్టలు అందజేశారు. తడి, పొడి చెత్తను వేరుగా చేసి ట్రాక్టర్‌లో వేయాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.



**- బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి..**

టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తో నే తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతున్నాయని దానికి రామగిరి మండలం నాగేపల్లి గ్రామం జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామని సర్పంచ్ కొండవేనా ఓదెలు యాదవ్ అన్నారు..మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ను భారీ మెజార్టీ గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన కోరారు..






# పుట్ట మధు మద్దతుగా భారీ బైక్ ర్యాలీ

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 28 అక్షరం న్యూస్:** రామగిరి మండలం కల్వర్చర్ల గ్రామానికి చెందిన రేండ్ల కుమారస్వామి,గ్రామ శాఖ అధ్యక్షులు సైన్ల తిరుపతి ఆధ్వర్యంలో 200 బైకులతో బిఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ కు మద్దతుగా రామగిరి మండలం మారుతి నగర్ నుండి లొంక కేసారం, సెంటినరీ కాలనీ వరకు బిఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ తీశారు. పుట్ట మధుకర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బి ఆర్ స్ నాయకులు పివి రావు, కొలిపాక సత్తయ్య, రేండ్ల అశోక్, జపతి శేఖర్, ఆసం తిరుపతి,మల్యాల మోహన్, మిట్ట కిట్టయ్య, శీలం లచ్చన్న అధిక సంఖ్యలో బి ఆర్ స్ నాయకులు పాల్గొన్నారు.



# రామగుండం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరబోతుంది..

**- గూండాయిజం రౌడీయిజం ప్రోత్సహించే వాళ్లను కాదు... అభివృద్ధి చెసే వాళ్లను ప్రజలు కోరుకుంటున్నారు.**
**- 30వ తేదీన మూడో నెంబర్ కారు గుర్తు పైన ఓటు వేసి గెలిపించండి.**
**- రామగుండం శాసనసభ్యులు టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.**




**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 28/ అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు పోతుందని అభివృద్ధి కొరకు అభివృద్ధి రామగుండం శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం తిలక్ నగర్ డౌన్ నుండి నుండి ప్రధాన చౌరస్తా వరకు బైక్ ర్యాలీ ఎమ్మెల్యే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలోనే ఈ ప్రాంతం అంతా వెనుకబడిపోయిందని అంతర్గాం స్పిన్నింగ్ మిల్లు మూతపడిపోయిందని, బీ.పి.ఎల్ ప్లాంట్ ఇక్కడ ప్రారంభం కాలేదన్నారు. గత ఇరవై రోజుల కాలంగా బీ ఆర్ఎస్ పార్టీ తనను సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన వాళ్ళు దొంగ ప్రచారాలు దుర్మార్గమైన పోస్టులు పెడుతూ దొంగ ఎడుపులు ఎడుస్తూ సింపతి పోందేందుకు ప్రయాత్నాలు చేస్తున్నరని వారి మాటాలు ప్రజలు నమ్మవద్దన్నారు. ఎన్నికల్లో ఓటర్లను మభ్యపెట్టేందులు నోట్ల కట్టలు పంచుతున్నరన్నారు. రామగుండం నియోజకవర్గంలో ప్రజల ఓట్లను కోలుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దాచిన డబ్బులు రెండు రోజుల క్రితం ఎలక్షన్ కమీషనర్ కు దోరికయాన్నారు. ఎనాడు ఈ ఊరి కోసం కానీ ఈ ప్రాంతం కోసం కాని పట్టించుకోని వాళ్లు దొంగ ఎడుపులు ప్రజలు నమ్మరన్నారు. గూండాయిజం రౌడీయిజం ప్రోత్సహించే వాళ్లను రామగుండం ప్రజలు నమ్మరని అభివృద్ధి చెసినా బీ.ఆర్.ఎస్ పార్టీ కి పట్టం కట్టనున్నరన్నారు. సిఎం కేసీఆర్ మంత్రివర్యులు కేటీఆర్ నాయకత్వం రామగుండం నియోజకవర్గం లో గత 5 ఎళ్ల కాలంలో మెడికల్ కళాశాల సబ్ రిజిస్టర్ కార్యాలయం ఇండస్ట్రీయల్ పార్కు సీనియర్ సివిల్ కోర్టు మాంజూరు చేయుంచామన్నారు. 30వ తేదీన మూడో నెంబర్ కారు గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో టి.బి.జి.కె.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య కార్పోరేటర్లు పాముకుంట్ల భాస్కర్ జంజర్ల మౌనిక జే.వి రాజు కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్ జిమ్మి బాబు ఇనుముల సత్యం నీరటీ శ్రీనివాస్ వడ్డెపల్లి శంకర్ కనకం శ్యాంసన్ చెలకలపల్లి శ్రీనివాస్ దొమ్మేటి వాసు ముప్పిడి సత్యప్రసాద్ ఇరుగురాళ్ల శ్రావన్ మెకల అబ్బాస్ మేతుకు దేవరాజ్ అనుముల కళావతి భూరుగు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తో పెద్దపల్లి వెల్లువెత్తిన విజయ రమణారావు ప్రజా అభిమానం

**- మార్పుకోరుకుంటున్న పెద్దపల్లి ప్రజానీకం**
**- ప్రజాభిమానంతో కాంగ్రెస్ జెండాలతో మెరిసిపోయిన పెద్దపల్లి**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 28 అక్షరం న్యూస్:** ఎన్నికల ప్రచారం చివరి రోజు సంధర్భంగా పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ నుండి భారీ ఎత్తున ప్రజా ఆశీర్వాద ఊరేగింపు ర్యాలీ నిర్వహించిన పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణ రావు మరియు కాంగ్రెస్ నాయకులు ఈ ప్రజా ఆశీర్వాద ఊరేగింపు ర్యాలీ కి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రివర్యులు మంథని తాజా మాజీ ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు మరియు కాంగ్రెస్ మేనీఫెస్టో పేదవర్గాలకు భరోసా ఇస్తోందని అన్నారు పెద్దపల్లి నియోజకవర్గ రైతుల కోసం మరియు పేదప్రజల సమస్యలపై ఇందిరమ్మ ఇండ్ల కోసం నిలబడ్డ ఏకైక నాయకుడు విజయరమణారావు అని అన్నారు గతంలో రైతులకు పంట నష్ట పరిహారం ఇప్పించిన ఘనత విజయరమణ రావుది అన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇదే ఉత్సహంతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు

మంథని ఎమ్మెల్యే దుద్ధిళ్ల శ్రీధర్ బాబు పెద్దపల్లి లోని ప్రజా ఆశీర్వాద ఊరేగింపు ర్యాలీ సందర్భంగా విజయ రమణ రావు మాట్లాడుతూ ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరియు పెద్దపల్లి ఓటరు మహాశయులకు ప్రజలందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు నేను మీ అందరి ఆశీర్వాదంతో పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను తమరందరు మీ అమూల్యమైన ఓటును 30వ తేదీన ఈవీఎం ప్యాడ్ లోని మొదటి సీరియల్ నంబర్ 1వ నెంబర్ లో గల కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు అలాగే గతంలో కాంగ్రెస్ పాలనలోనే గొప్ప పథకాలు అమలుతో ప్రజలకు మేలు జరిగింది అని తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లికి చేసింది ఎంలేదని అంటూ ఓట్లను నోట్లతో కొనాలని చూస్తున్నారని వారికి పెద్దపల్లి ప్రజలందరూ ఓటు అనే ఆయుధంతో బుద్ది చెబుతారని ప్రజలకు కష్టకాలంలో అందుబాటులో ఉంటూ పోరాటాలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఒక్కో రైతుకు క్వింటాకు 10 కిలోల కట్టింగ్ పెట్టి రైతులను ముంచిన మనోహర్ రెడ్డికి ఓటు అడిగే మొహం ఎక్కడిది అని ఇంకా 48 గంటలు ప్రతి కార్యకర్త దైర్యాన్ని కోల్పోకుండా కష్టపడాలి అని పిలుపునిచ్చారు పెద్దపల్లికి బైపాస్ రోడ్డు సాంక్షన్ అయినా పని చేయించే చేతకాని ఎమ్మెల్యే మన దాసరి మనోహర్ రెడ్డి అని పెద్దపల్లి ప్రజలందరూ దీనిని గమనించాలి అని నిన్న సుల్తానాబాద్ పట్టణంలో రోడ్ షో నిర్వహించిన షాడో ముఖ్యమంత్రి కేటీఆర్ పెద్దపల్లికి నువ్వు ఎం చేసావో సమాధానం చెప్పాలని నీ తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరు అని అన్నారు కేటీఆర్ ను హెచ్చరించారు అలాగే జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఎందుకు లేదు పెద్దపల్లికి బస్సు డిపో ఎందుకు ఇవ్వలేదు అని కేటీఆర్ మరియు స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని ప్రశ్నించారు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు రైతన్నలకు నిరుద్యోగులకు ఉపాధి కూలీలకు మహిళలందరికీ మేలు జరుగుతుంది అని అన్నారు పెద్దపల్లి ఎమ్మెల్యే గా నాకు ఒక్క అవకాశం ఇవ్వండిఅని కోరారు పెద్దపల్లికి కావాల్సిన బైపాస్ రోడ్ నిర్మిస్తా బస్సు డిపోను ఏర్పాటు చేసి చూపిస్తా అన్నారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనే కోర్టును ఏర్పాటు చేపిస్తా అలాగే ఎలిగేడులో పోలీస్ స్టేషన్ జూనియర్ కాలేజీ ఏర్పాటుతో పాటు పెద్దపల్లి రూరల్ మండలంతో పాటు గర్రెపల్లి మండలం చేసి చూపించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారుద.

## ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ఉద్యోగులకు 30వ తేదీన వేతనంతో కూడిన సెలవు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్.28/అక్షరం న్యూస్:** ఈ నెల 30వ తేదీన జరగనున్న శాసనసభ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ఉద్యోగులకు 30వ తేదీన వేతనంతో కూడిన సెలవు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు ఎన్నికల సామాగ్రి ఏర్పాట్లు చేయాల్సిన ఉన్నందున 29వ తేదీన సెలవు ప్రకటించినట్లు ఆమె పేర్కొన్నారు. 30వ తేదీన వ్యాపార సముదాయాలు, వివిధ పరిశ్రమలలో విధులు నిర్వహించే సిబ్బంది ఓటుహక్కు వినియోగానికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని పరిశ్రమలు, కార్మిక శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. ఫ్యాక్టరీలు, దుకాణాలు, సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులంద రికీ వేతనంతో కూడిన సెలవును పోలింగ్ రోజున 30.11.2023 (గురువారం) సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు వీలుగా సెలవు ప్రకటించి నట్లు చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెల్పిన బీసీ సంఘాలు...



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 28/అక్షరం న్యూస్ :** బీసీ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వము స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీ ల రిజర్వేషన్ని 34% శాతం నుంచి 22% శాతానికి తగ్గించి బీసీ ల రాజకీయ ప్రాధాన్యత తగ్గించారు అని పేర్కొన్నారు అదేవిదంగా దళితులకు 10లక్షలు దళిత బంధు ఇచ్చి బిసిలకు మాత్రం ఒక లక్ష ప్రకటించి అవమాన పరిచిన బిఆర్ఎస్ పార్టీ కి బుద్దిచెప్పాలంటే నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఉన్న పది నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు నారాయణ వరపు శ్రీనివాస్ బత్తిని మధు గౌడ్ పెళ్లూరి విజయ్ కుమార్ ఎంబీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బాసాటి హనుమంతరావు మేడేపల్లి కృష్ణమాచారి బచ్చల పద్మాచారి పుల్లారావు ముదిరాజ్ రాసాల సతీష్ కుమార్ యాదవ్ గునిగంటి వీరన్న నవీన్ బీసీ సంఘం మహిళా నాయకురాలు దర్శి వరలక్ష్మి తెలంగాణ ఉద్యమకారులు షేక్ అబ్దుల్ రెహమాన్ షేక్ మస్తాన్ శ్రీనివాస్ నాయక్ భట్టు రాజేంద్ర నాయక్ దొడ్డ శ్రీనివాస్ రెడ్డి లక్ష్మణ్ ప్రణయ్ సాయి గోపి నరసింహారావు భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంధుల పాఠశాలకు రూ.25 వేల విరాళం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ నవంబర్28/అక్షరం న్యూస్:** మండలం పరిధిలో అంధుల పాఠశాలకు రూ. 25 వేల విరాళం. ఒంగోలు అంధుల పాఠశాలకు రూ. 25 వేల విరాళం అందజేస్తున్న కృష్ణవేణి పాఠశాల ఉపాధ్యాయులు అయిజ ఏపీలోని ఒంగోలులో రీచ్ ఫర్ ది ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న అంధుల పాఠశాలకు అయిజ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు విరాళం: అందజేశారు. మంగళవారం పాఠశాలలో హెచ్ఎం మధుసూధన్రెడ్డి సూచనల మేరకు అంధుల పాఠశాల ప్రతినిధి దాసక్కు పాఠశాల ఉపాధ్యాయులు శాంతి, శ్రీరాములు రూ. 25 వేల నగదును అందజేశారు. అంధులు సైతం విద్య పరంగా అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలకు ఎదగాలనే దృక్పతంతో విద్యార్థుల సహకారంతో నగదును అందజేసినట్లు హెచ్ఎం మధుసూధన్రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికలవేళ మావోయిస్టుల అలజడి

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పూసుగుప్ప అటవీ ప్రాంతంలో లారీని తగులబెట్టిన మావోయిస్టులు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం/ నవంబర్.28/ అక్షరం న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పూసుగుప్ప అటవీ ప్రాంతంలో మంగళవారం రాత్రి మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. అటవీ ప్రాంతంలో ధాన్యం లోడుతో వస్తున్న లారీని అడ్డగించి ధాన్యాన్ని కిందకు దింపి కాలి లారీని తగలబెట్టారు. అసెంబ్లీ ఎన్నికల వేళ మావోయిస్టులు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడంతో భద్రాద్రి జిల్లా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దీంతో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు.

# బీజేపీ గెలుపు ఖాయం : తోకల శ్రీనివాస్‌రెడ్డి





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 28/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ సత్తా చాటడం ఖాయమని భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్లినా బీజేపీకి విశేష స్పందన వస్తుందన్నారు. మంగళవారం బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మైలర్ దేవ్ పల్లి హనుమాన్ టెంపుల్ నుంచి యాత్ర ప్రారంభమైంది. బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, దళిత సంఘాల కార్యకర్తలు, జనసేన అభిమానులతో ర్యాలీ కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు బీజేపీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. గత పాలకులు చేసిన తప్పిదాలతో నియోజకవర్గం పూర్తిగా అభివృద్ధికి దూరమైందన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు చొరవ చూపుతానని వెల్లడించారు.

# మహాత్మా జ్యోతిభా పూలేకు ఘన నివాళులు..



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్28/ అక్షరం న్యూస్:**
మండల పరిధిలో మహాత్మా జ్యోతిభా పూలేకు ఘన నివాళులు. అయిజ మండలంలో మున్సిపాలిటీలో కొత్త బస్టాండ్ కూడలిలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి భా పూలే వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగు శ్రీధర్ మాట్లాడుతూ ఆ కాలములో స్త్రీలకు చదువు అవసరం లేదని సమాజములో ఇంటికే పరిమితము కావాలని బ్రాహ్మణులు ఆదేశాలు ఉండేవి. కాని పూలే వారిని ఎదిరించి దేశంలో మొట్ట మొదటిగా తన భార్య సావిత్రి భాయ్ పూలేకు చదువు చెప్పి తన చేత పాఠశాల పెట్టి ఎన్నో సామాజిక రుగ్మతలను,అంటరాణి తనాన్ని రూపామపాడని మాట్లాడారు. ఈ కార్యక్రమములో బుడగ జంగాల జిల్లా నాయకులు మారెప్ప,రాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నాగరాజు మాదిగ, సీనియర్ నాయకులు అయ్యన్న, జగన్, సుందర్ రాజు,బీఆర్ఎస్ నాయకులు యోబు,ఏలీయాజర్ బోయహక్కుల నాయకులు రవి, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలతో గులాబీ పార్టీ భారీ ర్యాలీ



**- విద్యానగర్ నుంచి పెద్దమ్మ గుడి వరకు సాగిన ర్యాలీ**
**- ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా ,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.28/అక్షరం న్యూస్:** ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మంగళవారం ముగిసింది. మంగళవారం చివరి రోజు కావడంతో కొత్తగూడెం బిఆర్ ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రావిచేంద్ర ల ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ విద్యానగర్ కాలనీ,పోస్ట్ ఆఫీస్, సూపర్ బజార్ సెంటర్, గణేష్ టెంపుల్, లక్ష్మీదేవిపల్లి మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్, నవభారత్ పాల్వంచ,పెద్దమ్మ గుడి వరకు సాగింది. ఈ ర్యాలీ సందర్భంగా నియోజకవర్గ లోని 21వ జాతీయ రహదారి గులాబీ దండుతో దద్దరిల్లింది. నియోజకవర్గంలోని ప్రధాన రహదారి మొత్తం గులాబీ జెండాలతో గులాబీ మాయమైంది.ప్రధాన సెంటర్లలో గులాబీ శ్రేణుల నృత్యాలు డప్పు వాయిద్యాలు తో సందడి వాతావరణం నెలకొంది. ప్రచార ముగింపు చివరి రోజు ఎక్కడ చూసినా గులాబి కండువాళ్లు జెండాలు దర్శనమిచ్చాయి. ర్యాలీ సందర్భంగా ప్రధాన సెంటర్ లతోపాటు రహదారి పొడవున వనమా అభిమానులు వనమాకు అభివాదం చేయడంతో పాటు పూలు చల్లుతూ జేజేలు పలికారు. అదేవిధంగా వనమాసైతం ప్రజలు అభిమానులు కార్యకర్తలకు అభివాదం చేశారు.



# ముగిసిన ఎన్నికల ప్రచారం..

- ప్రచారాల హెూరు స్పీకర్ల జోరు తో విసుగెత్తిన ప్రజలు.
- ప్రచారం గప్‌చుప్‌తో ప్రజలకు కాస్త ఊరట..
- ఒకరోజు ఉండడంతో డబ్బు మద్యం పంపిణీలకు ఆయా పార్టీల వ్యూహం.
- ఓటర్లకు ఏరా వేసే పనిలో ఆయా పార్టీల అభ్యర్థులు.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 28/అక్షరం న్యూస్:** నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గత రెండు నెలలుగా జరిగిన ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం తో ముగిసింది ఎన్నికల ప్రచారం ముగియడంతో ప్రచార రతాలతో సౌండ్ స్పీకర్లతో ప్రతి గల్లీలో తిరుగుతూ ప్రజలను ఇబ్బంది పెట్టేలా చేసిన నాయకులు ప్రచారం ముగియడంతో ఎక్కడ ప్రచార రతాలను అక్కడే నిలిపివేశారు ప్రచారం చివరి రోజు కావడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు స్వతంత్ర పార్టీ అభ్యర్థులు హెూరాహెూరీగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ముగించారు ప్రచారం ముగియడంతో ఓటర్ మహాశయులను తమ వైపు తిప్పుకునే విధంగా మద్యం డబ్బులతో పంపిణీకి ఆయా పార్టీల అభ్యర్థులు రంగం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తుంది ప్రధాన జాతీయ పార్టీ అభ్యర్థి ఒకరు డబ్బు మద్యం పంపిణీ లో ముందంజలో ఉన్నారు మిగతా పార్టీలు అదే పనిలో ఉండి కాస్త ఆలస్యం చేస్తుండడంతో ఎవరిది డబ్బులు మద్యం ఇంకా ఎప్పుడు



ముగిసిన ఎన్నికల ప్రచారం

అందుతుందో తెలియదు అంటూ పలువురు వాళ్లు డివిజన్లో చర్చించుకుంటున్నారు ఒకరోజు బుధవారం మిగిలి ఉండడంతో ఆరోజు కాంగ్రెస్ బిజెపి బి ఆర్ ఎస్ స్వతంత్ర అభ్యర్థి డబ్బు మద్యం పంపిణీ కోసం ప్రత్యేక ప్రణాళికతో కసరత్తు చేస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.ఏ విధంగానైనా గెలవాలని ఆశతో ఆయా ప్రధాన పార్టీల అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థి ఓటర్లకు డబ్బు మద్యం అందే విధంగా వ్యూహాలు రూపొందిస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు మద్యం డబ్బు పంపిణీ చేయడానికి ప్రయత్నిస్తే మరొక ప్రత్యర్థి అభ్యర్థిని పట్టించే కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదులు చేసే పనిలో ఉన్నారు కొందరు పోలీసులకు సమాచారం ఇచ్చి ఎక్కడికి అక్కడ రైడింగ్ చేపిస్తున్నారు అభ్యర్థులు పంపించే డబ్బులకు మద్యం కు ఓటర్లు లొంగుతారో లేక ఎవరికి పట్టం కడతారో 30న జరిగే పోలింగ్ తేదీ నాడు వరకు వేచి చూడాల్సిందే.

# కూనంనేని గెలుపు ఖాయం : పోట్ల నాగేశ్వ రావు



**- సాంబశివరావు గెలుపుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకత్వం అహర్నిశలు కృషి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్.28/అక్షరం న్యూస్:**

ఈనెల 30న జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తన క్యాంపు కార్యాలయం నందు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కూనంనేని సాంబశివరావు మచ్చలేని మనిషి అన్నారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ ,ఎంఎల్ ,టీడీపీ టీజేఎస్ ప్రజా పంథా బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి కూనమనేని సాంబశివరావు గెలుపుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకత్వం అహర్నిశలు కృషి చేసి ఆయన గెలుపుకు బాటలు వేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని నాటి ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ వాటి అమలులో విఫలమైందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీటును అభ్యర్థించడంతో అధిష్టానం సిపిఐ వైపు మొగ్గుచూపుగా కిందిస్థాయి కార్యకర్తలు కొంత నిరాశకు లోనైన సంఘటనలు ఉన్నాయన్నారు. అయినప్పటికీ అందరిని సమాలోచనచేసి సమన్వయంతో సిపిఐ కి మద్దతు ఇచ్చి కూనంనేని సాంబశివరావు గెలుపు కొరకు ప్రచార లు నిర్వహించామన్నారు. ఏది ఏమైనా రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ఇంటికి పోయేది టిఆర్ఎస్ అన్నారు.

ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో కొత్తగూడెం ఓటర్లు సిపిఐ పార్టీ కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి సాంబశివరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దయానంద,బాలశౌరి, ధర్మారావు, రజియా బేగం, మౌలానా, సిపిఐ నాయకులు వాసిరెడ్డి మురళి, దళిత సంఘాల నాయకులు పూసపాటి శీను, మంద హనుమంతు, ఆంతోటి నాగేశ్వరరావు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 144 సెక్షన్ అమలు: సబ్ ఇన్స్పెక్టర్ బండి రాజేష్

**కరీంనగర్/ చిగురుమామిడి/ నవంబర్ 28 అక్షరం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతా వరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు, మంగళవారం 28/11/2023 సాయంత్రం 5 గంటల నుండి నవంబర్ 30 రాత్రి 12:00 వరకు 144 సెక్షన్ అమలులో ఉన్నందున చిగురుమామిడు మండల ప్రజలు ఐదుగురు లేదా,అంతకంటే ఎక్కువమంది గుంపులు గుంపులుగా తిరగొద్దని,రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు,గుర్తులు ప్రదర్శించొద్దని,మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై,మరియు ఎన్నికల సంఘం యొక్కనియమ నిబం ధనలు ఉల్లంఘించిన వారిపైచట్టపరమైన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ బండి రాజేష్ తెలిపారు.



## ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్, ఎస్పి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్.28/ అక్షరం న్యూస్:** జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పి డాక్టర్ వినీత్ మంగళవారం పాల్వంచ అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపుకు టేబుల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. లెక్కింపు కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు. లెక్కింపు కేంద్రంలో ఐరన్ మెష్ ఏర్పాటు చేయాలని చెప్పారు. వాహనాలు నిర్దేశించిన స్థలంలో నిలుపుదల చేయు విధంగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కేంద్రంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. ఏర్పాట్లు పర్యవేక్షణకు ఆర్ అండ్ బి ఈఈ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి కుసుమ కుమారిలకు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తదుపరి రిసెప్షన్ కేంద్రాల నుండి అత్యంత పటిష్ట భద్రతతో స్ట్రాంగ్ రూముకు ఈవిఎం లు తరలించనున్నట్లు చెప్పారు. పాల్వంచ మున్సిపల్ కమీషనర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కడియంను గెలిపించాలని మోటార్ సైకిల్ ర్యాలీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ )నవంబరు 28:** స్టేషన్ఘనపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని గెలిపించాలని కోరుతూ మండల కేంద్రం తో పాటు మండలంలోని కంచనపల్లి, ఖిలాషాపూర్, ఆశ్వరావుపల్లి,నిడిగొండ తదితర గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కడియం గెలుపుతోనే స్టేషన్ ఘనాపూర్ నియోజవర్గం మరింత అభివృద్ధి చెందిందని అన్నారు, కడియం భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల పని చేయాలని వారు పిలుపునిచ్చారు కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మారజోడు రాంబాబు, వై.కుమార్ గౌడ్, బొల్లం అజయ్మణికంఠ, వారాల రమేష్, పోకల శివకుమార్, ఎండి. బాషుమియా, యాద రాములు, మాళ్ల రాజు, తిప్పారపు బాబ రావు, నామాల బుచ్చయ్య, ఎదునూరి గణేశం, మహిపాల్ రెడ్డి, మల్కపురం లక్ష్మయ్య, గైని శ్రీనివాస్, కట్ల సదానందం, చెంచు రమేష్ గవ్వాని నాగేశ్వర రావు, గుండె జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని ఆదుకున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి...

**బచ్చన్నపేట/నవంబర్28/అక్షరం న్యూస్:** బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఈ.రాజేందర్ గత కొంత కాలంగా వెన్నుముక సమస్యతో తీవ్రంగా బాధపడేవారు. ఇటీవలే తన ఆరోగ్యం పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రికి వెళ్లారు. తన సమస్య పరిష్కారానికి ఆపరేషన్ అవసరం ఉండగా వారిది నిరుపేద కుటుంబ కావడంతో ఎం చేయాలో అర్థం కాని పరిస్థితి... ఈ విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి వెంటనే ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం బాధితుడి ఆపరేషన్ పూర్తయింది. దీంతో రాజేందర్ ఆరోగ్యం నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ఫోన్ కాల్ లో కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఆదుకోకపోతే తన భర్త బ్రతికే పరిస్థితి లేదని కంటతడి పెట్టారు. జీవితాంతం పల్లా రాజేశ్వర్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు.

## పొన్నం గెలుపు ఖాయం..

- కాంగ్రెస్ నాయకులు వల్లెపు మహేందర్



**హనుమకొండ/భీమదేవరపల్లి/ నవంబర్ 28 (అక్షరం న్యూస్):**

హుస్నాబాద్ నియోజకవర్గంలో పొన్నం ప్రభాకర్ గెలుపు ఖాయమని, ఆయనకు ఓటువేసి గెలిపించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని కాంగ్రెస్ నాయకులు వల్లెపు మహేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీ గ్రామంలో మంగళవారం ప్రచారం ముమ్మరంగా కొనసాగించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 70 నుంచి 88 అసెంబ్లీ స్థానాలు గెలిచి అధికారంలో వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. తొమ్మిదేళ్లు రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబ పాలనలో మగ్గిపోయిందని ఆరోపించారు. కెసిఆర్ ఎస్సీ, ఎస్టీ, బీసీలను మోసం చేసారని అన్నారు. దళిత ముఖ్యమంత్రి, మూడు ఎకరాల భూమి వంటి హామీలు, దళితబంధు, బీసీ బంధు దశలవారీగా ఇస్తానని రాజకీయ పబ్బం గడిపారని విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు ప్రజల సంక్షేమంపై చిత్తశుద్ధి లేదని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాయమాటలు ఇప్పుడు ప్రజలు నమ్మేపరిస్థితి లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి ప్రజలందరూ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని అన్నారు. హుస్నాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కడియం గెలుపుతోనే అభివృద్ధి

- మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్

**జనగామ జిల్లా /రఘునాదపల్లి/ ( అక్షరం న్యూస్ ), నవంబర్ 28:**

ఘనపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుతోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రఘునాథపల్లి మండల రీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ అన్నాడు. మంగళవారం జాఫర్ గూడెం గ్రామంలో కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటువేయాలని బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఈవీఎం నామూనాతో గడపగడపు తిరుగుతు శ్రీహరి, కారు గుర్తుకు ఓటుచేయాలని కోరారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో పట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు'వివరించారు. మరింత అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు అందరికి అందాలన్నా టీఆర్ఎస్ను గెలుపించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత రాజు, సీనియర్ నాయకుడు ఏదునూరి గట్టేశం, బుత్ కన్వినర్, బూత్ ఇంచార్జీలు, బూత్ కమిటీ మెంబెర్స్, గ్రామ సోషల్ మీడియా వారియర్స్, సీనియర్ నాయకులుబీ యూత్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు

- కారు గుర్తుకి ఓటు వేసి సతీష్ కుమార్ ని గెలిపించండి
- జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 28 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్, బిజెపి చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని, బి ఆర్ ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ ని ఆశీర్వదించాలని హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో జడ్పిటిసి వంగ రవీందర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముల్కనూర్ గ్రామంలో పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ శ్రేణులు అంబేద్కర్ కూడలి వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ మూడు గంటల కరెంటు కావాలా.. 24 గంటల కరెంటు కావాలో.. తేల్చుకోవాలన్నారు. రైతుబంధు రాకుండా ప్రతిపక్షాలు అడ్డుపడ్డాయని, డిసెంబర్ 3 తర్వాత రైతుబంధును ఎవరు ఆపలేరని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మూడవసారి గెలుపొందడం ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తంచేశారు. హుస్నాబాద్ నియోజవర్గంలో అభివృద్ధి,సంక్షేమం చేపట్టిన సతీష్ కుమార్ కు 30వ తేదీన ఎన్నికల్లో ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగ రవీందర్, ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొమరయ్య, ఎంపీటీసీలు బొల్లంపల్లి రమేష్, అప్పని పద్మ, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరపు సదానందం, బి ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ పార్టీకి బీసీల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదు



- గీకురు రవీందర్ జడ్పిటిసి సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు

**కరీంనగర్/చిగురుమామిడి/ నవంబర్ 28,(అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం బీసీల సంక్షేమానికి తిలోదకాలిచ్చిందని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బి అర్ ఎస్ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అణిచి వేస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో, రాష్ట్ర ఏర్పాటులో, బిసి కులాలు అద్భుతమైన పాత్ర పోషించారన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం దళిత బంధు, బిసి బంధు, కొత్త పెన్షన్లు, రేషన్ కార్డుల పంపిణీ, డబుల్ బెడ్ రూం లాంటి పథకాలు అమలుకు నోచుకుంటలేవన్నారు. బి అర్ ఎస్ మేనిఫెస్టోలో బీసీ సంక్షేమం కోసం వెనుకబడిన తరగతుల అభివృద్ధి పాలసీలను పేర్కొనలేక పోవడం శోచనీయం. బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే ఉపయోగించు కుంటున్నాయన్నారు.

కరెన్సీ నోట్లతో నోట్లను కొని మళ్ళీ అధికారంలోకి రావాలన్న కేసీఆర్ ఎత్తుగడలను చైతన్యవంతులైన బీసీ సామాజిక వర్గాలు తిప్పికొట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారములోకి రాగానే బిసి గణన చేపడుతుందని, యావత్తు బిసిలు ఆత్మ గౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర బీసీ ప్రచార కార్యదర్శి దాసరి ప్రవీణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, గట్టు ప్రశాంత్, గూడెం లక్ష్మి, పెసరి శ్రీనివాస్, కోనేటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం

- హుస్నాబాద్ ఎమ్మెల్యే గా పొన్నం ప్రభాకర్ గెలుపు పక్కా
- యువజన కాంగ్రెస్ నాయకులు కమలాకర్



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 28 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు దండెపల్లి కమలాకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మంగళవారం నమూనా ఈవీఎంలతో డోర్ టు డోర్ ప్రచారం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు, ప్రతినెలా రూ.2500, రూ .500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పేరిట ప్రతి ఏటా, రూ.15000 వేలు (రైతులు, కౌలు రైతులకు) రూ .12000 వ్యవసాయ కూలీలకు) వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్, గృహ జ్యోతి, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ .5 లక్షలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం, యువ వికాసం, విద్యార్థులకు రూ .5లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత రూ .4000 నెలవారీ ఫించన్, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా, ఇలాంటివి మరెన్నో ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ చేస్తుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో రేపు 30న జరిగే ఓటింగ్ లో చేయి గుర్తుకు వేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డోర్ టు డోర్ ప్రచారంలో ప్రజలను కోరారు. దండపల్లి కమలాకర్ తో పాటు నదులు జయకృష్ణ దేవరాజు శంకర్, నద్దునూరి సదానందం, ఇంగే తిరుపతి, మ్యక రాజు, సందీప్,విజేత బాబు,విజయ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నంను ఆశీర్వదించి గెలిపించండి..

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకట్ నారాయణ



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 28 (అక్షరం న్యూస్):** హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ నారాయణ అన్నారు. మండలంలోని ముల్కనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. డప్పు చప్పుల నడుమ కోలాహలంగా ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వెంకట్ నారాయణ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ను గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనేదే అని పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్ స్థానికంగా అందుబాటులో ఉండి ఎలాంటి సమస్య ఉన్న పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటాడని స్పష్టం చేశారు. ఈనెల 30న జరిగే పోలింగ్ లో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ ఇవ్వాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. పొన్నం ప్రభాకర్ ను గెలిపిస్తే క్యాబినెట్ మంత్రి అవుతారని, మంత్రి స్థాయిలో మన హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ప్రజలు ఆలోచించి పొన్నం ప్రభాకర్ ను ఆదరించాలని, భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. రిటైర్డ్ ప్రొఫెసర్ వీరన్న నాయక్, ఊస కోయిల ప్రకాష్, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మాడుగుల గోపి, ఎదులాపురం తిరుపతి, చిదురాల స్వరూప కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఆకర్షణీయంగా చిన్నారి



**హనుమకొండ/భీమదేవరపల్లి/ నవంబర్ 28 (అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార భారీ ర్యాలీలో గ్రామానికి చెందిన ఓ చిన్నారి ఆకర్షణీయంగా కనిపించింది. ఆ చిన్నారి కాంగ్రెస్ పార్టీ జెండా, కండువాతో పార్టీ కార్యకర్తల మధ్య జై కాంగ్రెస్ అంటూ తిరుగుతూ సందడి చేసింది. ఇది గ్రహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకట్ నారాయణ చిన్నారిని పలకరించారు.

## మంత్రి కేటీఆర్ పై పోలీస్ స్టేషన్లో పిర్యాదు




**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్ :**

సోమవారంవెలుగటూర్ రోడ్ షోలో మంత్రి కేటీఆర్ దళితులడైన నన్ను వాడు వీడు అన్న వ్యాఖ్యలు తెలంగాణ దళితులను కించపరిచినట్లే అంటూ ధర్మపురి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లురి లక్ష్మణ్ కుమార్ వెలగటూర్ పోలీస్ స్టేషన్లో మంత్రి కేటీఆర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో ఒక ఎస్సీ అభ్యర్థికిచెందిన నన్ను రోడ్ షో లో కేటీఆర్ వాడు నాలుగుసార్లు ఓడిపోయాడు చచ్చిపోతాను అని అన్నారని ఒక దళిత కుటుంబానికి చెందిన నన్ను వాడు వీడు అని సంబోధించడం పట్ల తెలంగాణ యావత్ దళితులను కించపరిచినట్లే నని వెంటనే కేటీఆర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి ,నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.